
గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పార్టీ రాష్ట్ర కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గూడూరి చెన్నారెడ్డి, సభ్యులు జి.విజయలక్ష్మి, కెహెచ్ఎస్ శర్మ, చింతపల్లి శోభారెడ్డి, మహేందర్‌రెడ్డి, తరుణ్ రెడ్డి, శ్రీలత తదితరులు.


గణతంత్ర దినోత్సవం శోభ ఉట్టిపడేలా ఎర్రగడ్డలో జాతీయ జెండా రంగులతో వస్త్రాలు ధరించిన చిన్నారులు


యూసుఫ్‌గూడ వార్డు కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్ తదితరులు


బంజారాహిల్స్‌లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే దానం నాగేందర్

వాడవాడలా ఉప్పొంగిన దేశభక్తి

బంజారాహిల్స్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): గణతంత్ర వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఎటు చూసినా దేశభక్తి ఉప్పొంగింది. జూబ్లీహిల్స్, ఖైరతాబాద్, సనత్‌నగర్ నియోజకవర్గాల్లో గణతంత్ర వేడుకల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ఖైరతాబాద్ నియోజకవర్గంలో నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే దానం నాగేందర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి.విజయారెడ్డి వివిధ ప్రాంతాల్లో వేర్వేరుగా జాతీయ జెండాలను ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్లు మన్నె కవితారెడ్డి, వెల్దండ వెంకటేష్ పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ప్రతి డివిజన్‌లో జెండా ఆవిష్కరించారు. వివిధ ప్రాంతాల్లో జరిగిన గణతంత్ర వేడుకల్లో కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్, సీఎన్‌రెడ్డి, వనం సంగీతాయాదవ్ పాల్గొన్నారు. సనత్‌నగర్ నియోజకవర్గంలో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ జెండా ఆవిష్కరించగా కార్పొరేటర్ లక్ష్మీబాల్‌రెడ్డి, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.


బీకేగూడలోని కంజర్ల లక్ష్మీనారాయణ యాదవ్ పార్క్‌లో జెండా ఆవిష్కరిస్తున్న పార్క్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కొత్తపల్లి రమేష్‌గౌడ్. కార్యక్రమంలో బి.కృష్ణగౌడ్, ఆంజనేయులుగౌడ్, గోపాలకృష్ణగౌడ్, మురళి, నరసింహ, శివగౌడ్, బోడ్డు ప్రసాద్, జ్ఞాన ప్రకాష్ మధు తదితరులు పాల్గొన్నారు.


ఖైరతాబాద్ రాజ్‌దూత్ చౌరస్తా వద్ద పతాకావిష్కరణ చేసిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌తో నాయకులు


ఖైరతాబాద్ మార్కెట్ చౌరస్తాలో త్రివర్ణ జెండా ఆవిష్కరించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి విజయారెడ్డితో మధుకర్‌యాదవ్ తదితరులు


ఖైరతాబాద్‌లోని రాష్ట్ర బీసీ కమిషన్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించి సెల్యూట్ చేస్తున్న కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్‌రావు, సభ్యులు సీహెచ్ ఉపేంద్ర, కిశోర్‌గౌడ్, అధికారులు


మధురానగర్ సంక్షేమ సమితి కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఇండస్ట్రియల్ ప్రాజెక్ట్స్,సేఫ్టీ కన్సల్టెంట్ కె.రాజేశ్వరరావు


జెండా వందనంలో ఎన్ఆర్ఆర్ పురంకాలనీ సంక్షేమ సంఘం నాయకులు


ఖైరతాబాద్‌లో బీజేపీ ఆధ్వర్యంలో జెండా ఎగురవేసిన డివిజన్ అధ్యక్షుడు ఆదర్శ్ వంశీకర్‌తో నాయకులు


రహ్మత్‌నగర్ బంగారు మైసమ్మ దేవాలయం వద్ద స్థానికులు ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వి.నవీన్‌యాదవ్.


పాటిగడ్డలో జరిగిన జెండా ఆవిష్కరణలో కార్పొరేటర్ టి.మహేశ్వరి, నాయకులు శ్రీహరి తదితరులు


ఎస్పార్టీనగర్‌లో పిల్లలతో కలిసి బస్తీనాయకులు


ఫిలింనగర్‌లో జెండాకు వందనం చేస్తున్న కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్


గణతంత్ర దినోత్సవంలో పీసీబీ చీఫ్ ఇంజనీర్ రఘు, అధికారులు సిబ్బంది


వెంగళరావునగర్ సంక్షేమ సమితి కార్యాలయం వద్ద జాతీయ జెండాకు వందనం చేస్తున్న కాలనీవాసులు


మోతీలాల్ నెహ్రూనగర్‌లో గణతంత్ర వేడుకల్లో సినీనటుడు సుమన్, కాలనీ ప్రతినిధులు విశాల్ తదితరులు


ఖైరతాబాద్‌లోని వాటర్‌బోర్డు ప్రధాన కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో త్రివర్ణ పతాకాన్ని బోర్డు ఎండీ సుదర్శన్ రెడ్డి ఆవిష్కరించారు. డైరెక్టర్లు అజ్మీరాకృష్ణ, శ్రీధర్‌బాబు, పీఎల్ ప్రవీణ్‌కుమార్, రవికుమార్, స్వామి, సీజీఎంలు, జీఎం పాల్గొన్నారు.


పవర్ ఇంజనీర్స్ భవన్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రత్నాకర్‌రావు


బీజేపీ పార్టీ శ్రేణులతో కలిసి బాలయ్యనగర్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం సనత్‌నగర్ మాజీ ఎమ్మెల్యే మర్రి శశిధర్‌రెడ్డి


ఎస్ఆర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐలు, పోలీస్ సిబ్బందితో కలిసి జాతీయ గణతంత్ర వేడుకల్లో ఇన్‌స్పెక్టర్ రామ్ ప్రసాదరావు

యువత క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలి


క్రికెట్ ఆడుతున్న ఎమ్మెల్యే తలసాని

అమీర్‌పేట, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): యువత క్రీడలపట్ల ఆసక్తి పెంచుకుని దృఢంగా ఉండాలని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. శుక్రవారం అమీర్‌పేట జీహెచ్ఎంసీ గ్రౌండ్‌లో తలసాని ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌కు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ముందుగా గ్రౌండ్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం క్రికెట్ ఆడి పోటీలకు హాజరైన క్రీడాకారులను ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామన శేషకుమారి, నిర్వాహకులు కార్తీక్‌కుమార్, చింటుతో పాటు బీఆర్ఎస్ నాయకులు డివిజన్ జనరల్ సెక్రటరీ సంతోష్‌కుమార్, కూతురు నర్సింహ, గులాబ్‌సింగ్, రాజీవ్ రోహిత్, కట్ట బలరాం, ఉత్తమ్‌కుమార్, సుమిత్‌సింగ్, బాసాలక్ష్మి పాల్గొన్నారు.

మద్యం మత్తులో దాడి చేసిన ఒకరిపై కేసు

యూసుఫ్‌గూడ, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో జ్యూస్ అమ్ముకునే వ్యక్తిపై దాడి చేసిన వ్యక్తిపై మధురానగర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఝార్ఖండ్ రాష్ట్రంకు చెందిన రాజ్‌కిశోర్‌కుమార్ యాదవ్ నగరంలోని సంజీవరెడ్డినగర్ బాపునగర్‌లో నివాసం ఉంటూ వెంగళరావునగర్‌లో జ్యూస్‌షాపు నడుపుతున్నాడు. అయితే 24వ తేదీ రాత్రి 11 గంటల సమయంలో తన షాపుకు ఎదురుగా ఉన్న అపార్ట్‌మెంట్ వాచ్‌మెన్ కుమారుడు క్రిష్ణ మద్యం మత్తులో వచ్చి జ్యూస్ అడిగాడు. రాజ్‌కుమార్ డబ్బులు అడగగానే కోపోద్రిక్తుడై నన్నే డబ్బులు అడుగుతావా అంటూ తిడుతూ రాజ్‌కుమార్‌పై దాడి చేశాడు. దీంతో రాజ్‌కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

కారు ఢీకొని ఒకరికి గాయాలు

వేగంగా వచ్చిన కారు ఢీకొట్టటంతో ఒకరికి తీవ్రగాయాలయ్యాయి. మల్కాజ్‌గిరిలో నివాసం ఉండే బి.వెంకటేష్ ఓ ప్రైవేట్ సంస్థలో ఫీల్డ్ ఎగ్జిక్యూటీవ్‌గా పని చేస్తుంటాడు. అయితే శుక్రవారం మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో యూసుఫ్‌గూడ ఆర్‌బీఐ క్వార్టర్స్ ప్రాంతంలో తన ద్విచక్రవాహనంపై వెళ్తుండగా ఆర్బీఐ క్వార్టర్స్ నుంచి అమీర్‌పేట వైపు వెళ్తున్న కారు నిర్లక్ష్యంగా వేగంగా వెళుతూ వెంకటేష్‌ను ఢీ కొట్టింది. దీంతో అతడికి గాయాలవటంతో పాటు ఎడమ కాలు విరిగింది. వెంకటేష్ తన భార్య అక్కడికి వచ్చి ఆసుపత్రిలో చేర్పించింది. అనంతరం మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

'నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 50 శాతం ఇవ్వాలి'

రాంనగర్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): నామినేటెడ్, కార్పొరేషన్ పోస్టుల్లో బీసీలకు 50 శాతం పదవులు ఇవ్వాలని కోరుతూ సీఎం రేవంత్‌రెడ్డికి ఎంపీ ఆర్.కృష్ణయ్య శుక్రవారం లేఖ రాశారు. ఇందుకు సంబంధించిన వివరాలను శుక్రవారం బీసీభవన్‌లో ఆయన వెల్లడించారు. ప్రభుత్వ సంస్థల చైర్మన్లు, డైరెక్టర్లు, మార్కెట్, దేవాదాయ కమిటీలు, ఇతర నామినేటెడ్ పదవుల్లో బీసీలకు 50 శాతం పదవులు ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి బీసీలు మద్దతు ఇచ్చారని, పార్టీలోని సమర్థులైన నాయకులకు పదవులు ఇవ్వాలని కోరామన్నారు. వచ్చే బడ్జెట్‌లో బీసీలకు 20 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలని, ఇంజనీరింగ్ విద్యార్థులకు పూర్తి ఫీజు మంజూరు చేయాలని, బీసీ బంధు పథకం ప్రవేశపెట్టి బీసీ కుటుంబానికి 20 లక్షలు మంజూరు చేయాలని, మంత్రివర్గంలో 50 శాతం కోటా బీసీలకు ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరామని ఆయన తెలిపారు. ఇటీవల సీఎం ప్రకటించిన నలుగురు ప్రభుత్వ సలహాదారులలో ఒక్కరూ బీసీలు లేకపోవడం బాధాకరమన్నారు.

విద్యుత్ ఉండని ప్రాంతాలు

పంజాగుట్ట, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): మరమ్మతుల కారణంగా బంజారాహిల్స్ ఏడీఈ పరిధిలోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ శ్రీనివాస్ తెలిపారు. విశ్వభారతి, ఆర్ట్ గ్యాలరీ ఫీడర్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, నాగార్జుననగర్, బెంజ్ షోరూం ఫీడర్ల పరిధిలో మధ్యాహ్నం 12.30 నుంచి మధ్యాహ్నం 2 గంట వరకు, ఇమేజ్ గార్డెన్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు, జయప్రకాష్‌నగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు కరెంట్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

- ఎర్రగడ్డ, బాపునగర్ కమ్యూనిటీ హాల్ ఫీడర్ల పరిధిలో ఉదయం 10 నుంచి 12 గంటల వరకు, రామారావునగర్‌కాలనీ, ఐఏఎస్ క్వార్టర్స్ ఫీడర్ల పరిధిలో 2 నుంచి 4 గంటల వరకు కరెంట్ ఉండదని ఏడీఈ తెలిపారు.

యూనివర్సిటీ హబ్‌తో ప్రత్యేక భాగస్వామ్యం

వైస్ ప్రెసిడెంట్ విక్టర్ ఫించ్

అమీర్‌పేట, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): యూనివర్సిటీ హబ్‌తో తాము ప్రత్యేక భాగస్వామ్యాన్ని కుదుర్చుకున్నట్లు అమెరికాలోని ప్రసిద్ధ ప్రైవేట్ విద్యా సంస్థ ఆల్మా యూనివర్సిటీ ప్రకటించింది. విద్యాపరంగా అత్యున్నత ప్రమాణాలకు కట్టుబడి వివిధ రంగాలలో వైవిధ్యమైన అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులను అందిస్తుందని ఆల్మా వైస్ ప్రెసిడెంట్ విక్టర్ పించ్ అన్నారు. శుక్రవారం అమీర్‌పేటలోని సౌత్ ఇండియా షాపింగ్ మాల్ నాలుగో అంతస్తులో ఏర్పాటు చేసిన సమావేశం దీనికి సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. అమెరికా మిషిగన్‌లో ఉన్న ఆల్మా కళాశాలను 1886లో స్థాపించడం జరిగిందన్నారు. ఇందులో మేధోపరమైన వృద్ధితో పాటు సమాజానికి ఎంతో కొంత చేయడానికి చిహ్నంగా అభివృద్ధి చెందిందన్నారు. తమ కళాశాలలో విద్యార్థులు ఆర్ట్స్, సైన్సెస్, హ్యూమానిటీస్, సోషల్ సైన్సెస్ వంటి వివిధ అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులను నేర్చుకోవచ్చాన్నారు. సమగ్ర విద్య అందించాలన్న సంస్థ నిబద్ధత వల్ల తరగతి గదికే విద్యార్థులు పరిమితం కారన్నారు. తమ కళాశాల గ్రాడ్యుయేట్ స్థాయి అంతర్జాతీయ కోర్సుల కోసం యూనివర్సిటీ హబ్‌తో ప్రత్యేక ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు. కేవలం యూనివర్సిటీ హబ్ నుంచి వచ్చే వారి కోసం ప్రత్యేక కోర్సులైన ప్రొఫెషనల్ మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్, ప్రొఫెషనల్ మాస్టర్ ఆఫ్ సైన్స్ కమ్యూనికేషన్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, సైబర్ సెక్యూరిటీలో ప్రొఫెషనల్ మాస్టర్ సైన్స్, ప్రొఫెషనల్ మాస్టర్ ఆఫ్ సైన్స్ ఇన్ డేటా సైన్స్ ఇన్ ఇంజనీరింగ్ మేనేజ్‌మెంట్ కంప్యూటర్ సైన్స్‌లో మాస్టర్ సైన్స్ కోర్సులు ఉన్నాయని వెల్లడించారు. కార్యక్రమంలో వర్సిటీ హబ్ వ్యవస్థాపకుడు డాక్టర్ అనిల్‌పల్లా, కళాశాల చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డీన్ ఆఫ్ గ్రాడ్యుయేట్ స్టడీస్ టీమ్ పిన్నే, హబ్ ప్రతినిధి రవిప్రకాష్ పాల్గొన్నారు.

ముగిసిన యూత్ స్కాలర్ లెర్నింగ్ ప్రోగ్రామ్

హైదరాబాద్ సిటీ, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): తమ చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన విద్యార్థుల కోసం ఐఎంటీ హైదరాబాద్‌కు చెందిన మేనేజ్‌మెంట్ విద్యార్థులు నాలుగు నెలలుగా నిర్వహిస్తున్న యూత్ స్కాలర్ లెర్నింగ్ ప్రోగ్రామ్ విజయవంతంగా ముగిసింది. గణతంత్ర దినోత్సవ వేళ ముగింపు వేడుకలను కాలేజీలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎంటీ హైదరాబాద్ కమ్యూనిటీ కనెక్ట్ చైర్‌పర్సన్ డాక్టర్ రోమినా మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత పిల్లలకు విద్యాపరమైన సహాయాన్ని అందించడానికి ప్రోగ్రామ్ ఎలా రూపొందించబడిందో వివరించారు. యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సీఈఓ రేఖా శ్రీనివాసన్ మాట్లాడుతూ సామాజిక కార్యక్రమాల్లో విద్యార్థుల అనుభవం, వ్యాపారవేత్తలుగా వారి నిర్ణయాలను ఎలా ప్రభావితం చేస్తుందో తెలిపారు.

● సన్మానం


మోడల్ కాలనీలో నివసిస్తున్న 92 సంవత్సరాల జగత్‌లక్ష్మిని కాలనీ సీనియర్ సిటిజెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సారిపల్లి కొండలరావు, కార్యదర్శి జేఎస్‌టీ సాయి సన్మానించారు. కృష్ణశాస్త్రి, వెంకటేశ్వర శర్మ నాగమణి, సుబ్బారెడ్డి పాల్గొన్నారు. - సనత్‌నగర్, ఆంధ్రజ్యోతి

● చిరంజీవికి సన్మానం


పద్మవిభూషణ్ పురస్కారానికి ఎంపికైన సినీనటుడు చిరంజీవిని సన్మానిస్తున్న ఫిలింనగర్ కల్చరల్ సెంటర్ నిర్వాహకులు కాజా సూర్యనారాయణ, ఆదిశేషగిరిరావు, ముళ్లపూడి మోహన్ తదితరులు.

- బంజారాహిల్స్, ఆంధ్రజ్యోతి


సింగరి సుదర్శన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అఖిలపక్ష నాయకులు

ఘనంగా సింగరి సుదర్శన్ జయంతి

ఖైరతాబాద్, జనవరి 26(ఆంధ్రజ్యోతి): ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవ కమిటీ చైర్మన్ సింగరి సుదర్శన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి గణపతి వేదిక వద్ద ఖైరతాబాద్‌వాసులు నివాళులర్పించారు. ఉత్సవ కమిటీ కన్వీనర్ సందీప్‌రాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు ఘనంగా నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా పేదలకు అన్నదానంతో పాటు పలు ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఆయన కుమారుడు రాజ్‌కుమార్, కుమార్తె, బీజేపీ బీజేపీ నాయకురాలు వీణా మాధురి తదితరులు పాల్గొన్నారు.

చేనేత కళాకారులకు ప్రభుత్వ సహకారం: మంత్రి తుమ్మల

బంజారాహిల్స్, జనవరి 26(ఆంధ్రజ్యోతి): చేనేత కళాకారులకు ప్రభుత్వ సహకారం ఎప్పటికీ ఉంటుందని, ప్రతిఒక్కరూ చేనేత వస్త్రాలను ధరించి చేనేత కళాకారులకు ప్రోత్సాహాన్ని అందించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం శ్రీనగర్ కాలనీలోని సత్యసాయి నిగమాగమంలో ఇండియన్ సిల్క్‌గ్యాలరీ పేరిట ఏర్పాటు చేసిన చేనేత ఎగ్జిబిషన్‌ను మంత్రి ప్రారంభించారు. చేనేత కళాకారుల ఉత్పత్తులను తిలకించి వారిని అభినందించారు. సిల్క్ మార్క్‌తో నాణ్యమైన వస్త్రాలను తక్కువ ధరలకే అందిస్తున్న ఇండియన్ సిల్క్ గ్యాలరీ వినియోగదారులకు అందిస్తున్న నిర్వాహకులు శ్రీనివాసరావును అభినందించారు. ఇలాంటి వస్త్రప్రదర్శనల ద్వారా చేనేతకారులకు చేయూతను, వారి ఉత్పత్తులు నేరుగా వినియోగదారుకు చేరువ అవుతాయని అన్నారు. దేశంలోని ప్రముఖ నగరాలకు చెందిన చేనేత కళాకారులు వారి ఉత్పత్తులను సుమారు 80 స్టాల్స్‌లో ఏర్పాటుచేశామని సిల్క్ ఇండియా సీఈఓ వినయ్ తెలిపారు. మినిస్ట్రీ ఆఫ్ టెక్స్టైల్స్ ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అరుణ్ కుమార్, డాక్టర్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. ఫిబ్రవరి 3 వరకూ ఈ ఎగ్జిబిషన్ అందుబాటులో ఉంటుందని తెలిపారు.


ప్రదర్శనను తిలకిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



విజేత సూపర్ మార్కెట్ 108 శాఖను ప్రారంభిస్తున్న పారిశ్రామిక వేత్త భూమ్‌రావు, ఎండీ జగన్మోహన్‌రావు

విక్రమ్‌పురిలో విజేత సూపర్ మార్కెట్ ప్రారంభం

మారేడుపల్లి, జనవరి 26(ఆంధ్రజ్యోతి): విక్రంపురిలో విజేత సూపర్ మార్కెట్ 108వ శాఖ ప్రారంభమైంది. నాణ్యమైన సరుకులను అందించే సూపర్ మార్కెట్ల సేవలను వినియోగదారులు ఆదరిస్తారని విజేత సూపర్ మార్కెట్ నిర్వాహకులు ఎండీ ఎం.జగన్మోహన్‌రావు అన్నారు. ఈ మేరకు శుక్రవారం సికింద్రాబాద్ కార్ఖాన విక్రంపురిలో విజేత సూపర్ మార్కెట్ 108వ శాఖను ప్రముఖ పారిశ్రామికవేత్త భూమ్‌రావుతో కలిసి విజేత సూపర్ మార్కెట్స్ ఎండీ జగన్మోహన్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1999లో సూపర్ మార్కెట్ వ్యాపారంలోకి ఒక బ్రాంచితో ప్రారంభమై నేడు విజేత సూపర్ మార్కెట్స్ ఒక బ్రాండ్‌గా నిలిచిందని పేర్కొన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో వినియోగదారులకు సరసమైన ధరలకు అత్యున్నతమైన నాణ్యమైన సరుకులను అందించడమే తమ విజేత సూపర్ మార్కెట్స్ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. తాజా కూరగాయలు సైతం కస్టమర్లకు అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. కార్యక్రమంలో సూపర్ మార్కెట్ ఈడీఎం సందీప్‌చౌదరి, మార్కెటింగ్ డైరెక్టర్ సిద్ధార్థ పాల్గొన్నారు.

యువత క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలి

- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

అమీర్‌పేట, జనవరి 26(ఆంధ్రజ్యోతి): యువత క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకుని దృఢంగా ఉండాలని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం అమీర్‌పేట జీహెచ్‌ఎంసీ గ్రౌండ్‌లో తలసాని ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌కు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై ప్రారంభించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ముందుగా గ్రౌండ్‌లో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం క్రికెట్ ఆడి పోటీలకు హాజరైన క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఇలాంటి పోటీలను వేదికగా చేసుకుని క్రీడాకారులు తమ ప్రతిభను చాటాలన్నారు. మూడు రోజుల పాటు జరుగనున్న ఈ పోటీల్లో నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 40 జట్లు పాల్గొంటున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, నిర్వాహకులు కార్తీక్‌కుమార్, చింటుతో పాటు బీఆర్‌ఎస్ నాయకులు డివిజన్ జనరల్ సెక్రెటరీ సంతోష్‌కుమార్, నాయకులు గులాబ్‌సింగ్‌రాజ్ పురోహిత్, కట్ట బలరాం, ఉత్తమ్ కుమార్, సుమిత్‌సింగ్, బాసా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న రామ్మోహనరావు, కళార్చన తదితరులు

ఘనంగా ప్రభుత్వ కళాశాల వార్షికోత్సవం

మారేడుపల్లి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): మారేడుపల్లిలోని డాక్టర్. మనగ రామ్మోహనరావు ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవాన్ని శుక్రవారం పద్మశాలీ కల్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా డాక్టర్. మనగ రామ్మోహనరావు, సీనియర్ జడ్జి జి.కళార్చన, సామాజిక సాంఘిక సేవకుడు తాటికొండ పట్టాభి, సేవ్ సీడ్ ఆర్గనైజేషన్ సీఈఓ గౌతంకుమార్ మాట్లాడుతూ చదువుతో పాటు లలిత కళల్లో చురుగ్గా పాల్గొనాలని అన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రిన్సిపాల్ శ్రీదేవి, వైస్ ప్రిన్సిపాల్ ఉజ్వల్‌లు కళాశాల వివిధ రంగాల్లో సాధించిన ప్రగతిని వివరించారు.



తాడ్‌బండ్ వద్ద జ్యోతిని వెలిగించి జాయ్ ఈ బైక్‌లను ప్రారంభిస్తున్న కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి

కోదండరామ్ నియామకంపై బీఆర్‌ఎస్ నాయకుల వ్యాఖ్యలు సరికాదు

- కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

బోయినపల్లి, జనవరి 26(ఆంధ్రజ్యోతి): తెలంగాణ గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా కోదండరాం, అమీర్ అలీ ఖాన్‌ల నియామకం అంశంపై బీఆర్‌ఎస్ నాయకుల వ్యాఖ్యలు సరైనవి కావని, వారు ఏ పార్టీతో సంబంధంలేని వారని కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి పేర్కొన్నారు. సికింద్రాబాద్‌లోని తాడ్‌బండ్‌లో కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి శుక్రవారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జాయ్ ఈ బైక్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బైక్స్ మూలంగా కాలుష్యం నియంత్రణలో ఉండడంతో పాటు ఇంధనం పొదుపు అవుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ బైక్‌లను వినియోగించాలని, మేకిన్ ఇండియాలో భాగంగా ప్రధానమంత్రి మోదీ అనేక రంగాలలో నూతన సంస్కరణలకు పెద్దపీట వేశారని ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో సిబ్బంది, బీజేపీ నాయకులు, ఎమ్మెల్యే అభిమానులు పాల్గొన్నారు.

టీడబ్ల్యూ జేఏ క్యాలెండర్ ఆవిష్కరణ

సనత్‌నగర్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్(టీడబ్ల్యూ జేఏ)కు చెందిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను సీఎం సోదరుడు ఎనుముల తిరుపతిరెడ్డి జూబ్లిహిల్స్‌లో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించుకునేందుకు ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీడబ్ల్యూ జేఏ)ను స్థాపించడం అభినందనీయమన్నారు. గిరిజన జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి తన వంతు గొంతుకను వినిపిస్తానన్నారు. టీడబ్ల్యూజేఏ క్యాలెండర్‌ను ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీడబ్ల్యూ జేఏ) వ్యవస్థాపక అధ్యక్షులు బానోత్ వెంకట్‌నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ భగవాన్‌నాయక్, భద్రినాయక్ పాల్గొన్నారు

బాలిక అదృశ్యం

మారేడుపల్లి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): మారేడుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో 13 సంవత్సరాల బాలిక అదృశ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం బాలిక తల్లిదండ్రులు పని కోసం బయటికి వెళ్లారు. పనులు చేసుకొని ఇంటికి వచ్చే సరికి బాలిక కనిపించకపోవడంతో చుట్టుపక్కల వెతికినా కనిపించకపోవడంతో శుక్రవారం బాలిక తల్లిదండ్రులు మారేడుపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

రాజ్యాంగం అమలైతేనే పేదలకు న్యాయం

- బీఎస్పీ అధ్యక్షుడు ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్

హైదరాబాద్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగం ఎంతో పవిత్రమైందని, అందులోని నిబంధనలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా. ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ అన్నారు. 75వ గణతంత్ర దినోత్సవాన్ని కాగజ్‌నగర్‌లోని తన నివాసంలో శుక్రవారం నిర్వహించారు. జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. పటిష్టమైన రాజ్యాంగం వల్లనే భారతదేశం ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా నిలిచిందన్నారు.



సీతాఫల్‌మండి క్యాంపు కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పద్మారావుగౌడ్, కార్పొరేటర్ సామల హేమ తదితరులు



సికింద్రాబాద్‌లో కొత్త ఎల్లయ్య హైస్కూల్ వద్ద తిరంగ ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్



సికింద్రాబాద్ తెలంగాణ జుడీషియల్ అకాడమీలో జెండా ఆవిష్కరిస్తున్న జడ్జి కె.లక్ష్మణ్, డైరెక్టర్ ఎం.రాజేందర్, డిప్యూటీ డైరెక్టర్ ఎన్.వెంకట్‌రాం

మురిసిన మువ్వన్నెల జెండా

- ఘనంగా గణతంత్ర వేడుకలు

జోన్ బృందం (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్, కంటోన్మెంట్, సనత్‌నగర్ నియోజకవర్గాల్లో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవాన్ని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. సికింద్రాబాద్, సనత్‌నగర్, కంటోన్మెంట్ ఎమ్మెల్యేలు తీగుళ్ల పద్మారావుగౌడ్, తలసాని శ్రీనివాస్‌యాదవ్, లాస్యనందితతో పాటు కార్పొరేటర్లు సామల హేమ(సీతాఫల్‌మండి), కందిశైలజ(బౌద్ధనగర్), బీజేపీ సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, ఉపాధ్యక్షుడు రాచమల్ల కృష్ణమూర్తి, మాజీ మేయర్ బండ కార్తీకరెడ్డి, హైదరాబాద్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం.అనిల్‌కుమార్‌యాదవ్, టీపీసీసీ కార్యదర్శి ఆదం సంతోష్‌కుమార్, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ తదితరులు జాతీయ జెండాను ఎగురవేసి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

900 అడుగుల మువ్వన్నెల పతాక ర్యాలీ

సికింద్రాబాద్/రాంగోపాల్‌పేట్ : భారత్‌మాతాకీ జై.. ఈస్ట్ ఆర్ వెస్ట్ ఇండియా ఈజ్ బెస్ట్.. జైశ్రీరామ్ నినాదాలతో, దేశభక్తి గీతాలతో లష్కర్ పుర వీధులు మారుమ్రోగాయి. సికింద్రాబాద్ కొత్తఎల్లయ్య హైస్కూల్, మక్తల ఫౌండేషన్‌ల ఆధ్వర్యంలో శుక్రవారం 900అడుగుల భారీ మువ్వన్నెల పతాకాన్ని ర్యాలీగా ఊరేగించారు. మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ జెండా ఊపి తిరంగా ర్యాలీని ప్రారంభించారు. వివిధ వేషధారణల్లో ఉన్న చిన్నారులను ఆప్యాయంగా పలకరించి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మాజీ కార్పొరేటర్ అత్తెల్లి అరుణశ్రీనివాస్‌గౌడ్, అత్తెల్లి మల్లికార్జున్‌గౌడ్, మక్తల ఫౌండేషన్ వ్యవస్థాపకుడు జలంధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. కాగా వివిధ వేషధారణలతో చిన్నారులు జాతీయ సమైక్యత, సమగ్రత, ఆధ్యాత్మిక చింతనలను ప్రతిబింబించారు. సోమసుందరం వీధిలోని కొత్త ఎల్లయ్య హైస్కూల్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ మంజు థియేటర్, పార్క్‌లేన్, మహాత్మాగాంధీ విగ్రహం, సుభాష్‌రోడ్, ప్యాట్నీ సెంటర్‌ల మీదుగా తిరిగి స్కూల్‌కు చేరుకుంది. అతిపెద్ద పతాకాన్ని, వేషధారణలను దారిపొడవునా ప్రజలు తమ సెల్‌ఫోన్లలో చిత్రీకరించారు.



ఓయూ ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఓయూ వీసీ డా. రవీందర్, ఓయూ రిజిస్ట్రార్ ప్రొ. పి. లక్ష్మీనారాయణ, ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొ. సి. గణేష్, ప్రొ. సూర్యధనుంజయ్



పార్శిగుట్ట ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న మంద కృష్ణమాదిగ



సీతాఫల్‌మండి చౌరస్తాలో వేడుకల్లో డీసీసీ అధ్యక్షుడు ఎం.అనిల్‌కుమార్‌యాదవ్, జగదీశ్వరరావు



వారాసిగూడలో బీజేపీ మహంకాళి జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి సారంగపాణి



వారాసిగూడ చౌరస్తాలో వేడుకల్లో కార్పొరేటర్ కంది శైలజ, మాజీ కార్పొరేటర్ నారాయణ తదితరులు



వారాసిగూడ చౌరస్తాలో వేడుకల్లో మాజీ మేయర్ బండ కార్తీకరెడ్డి తదితరులు



సికింద్రాబాద్‌లో గణతంత్ర వేడుకల్లో టీపీసీసీ కార్యదర్శి ఆదం సంతోష్‌కుమార్ తదితరులు



ఉత్తమ ప్రతిభ చూపిన సిబ్బందిని సత్కరిస్తున్న ఆర్టీసీ ఈడీ పురుషోత్తం, రంగారెడ్డి రీజనల్ మేనేజర్ శ్రీధర్



పాన్‌బజార్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్ తదితరులు



సికింద్రాబాద్ స్ట్రీట్ వెండర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకల్లో బాబురావు, గౌరిశంకర్, నందికంటి రవి, వెండర్స్ తదితరులు



చిలకలగూడ ఆల్‌ఇండియా రిటైర్డ్ రైల్వేమన్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆసరా ఉపాధ్యక్షుడు జి. నాగేశ్వరరావు, అధ్యక్షుడు ఎస్. శ్రీధర్, శివకుమార్, గిరిజ, బాబురావు



మార్వాడి యువమోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ దీపిక



మోతీలాల్ నెహ్రూనగర్‌లో గణతంత్ర వేడుకల్లో సినీ నటుడు సుమన్, కాలనీ ప్రతినిధులు విశాల్



పాటిగడ్డలో జెండా ఆవిష్కరణలో కార్పొరేటర్ టి. మహేశ్వరి, నాయకులు శ్రీహరి తదితరులు



బోయినపల్లి చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరణలో ఎమ్మెల్యే మల్లారెడ్డితో ముప్పిడి మధుకర్, మహేశ్వర్‌రెడ్డి



బోయినపల్లి సీతారాంపురంలో జాతీయ జెండా ఆవిష్కరణలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్, మాజీ సభ్యుడు పాండుయాదవ్



బొల్లారంలోని సాధన మందిరం వద్ద జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే లాస్య నందిత, వేణుగోపాల్‌రెడ్డి, కేజీ రవికుమార్, మురళీయాదవ్



రాష్ట్రపతి నిలయంలో ఎస్టేట్ ఆఫీసర్ డాక్టర్ కె. రజనీ ప్రియ, అధికారులు అసిస్టెంట్ కమాండెంట్ నరేష్ నర్లియా, ప్రకాష్, ఏవీఎస్‌రెడ్డి



మారేడుపల్లిలోని సంజీవయ్యనగర్ కాలనీలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యుడు జె. రామకృష్ణ తదితరులు



బొల్లారంలో జాతీయ జెండాను ఆవిష్కరణలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జయప్రకాష్, సుభాష్ రెడ్డి, కరుణాకర్, ముఖేష్



మాణికేశ్వరనగర్, బోయిగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో బహుమతులు అందజేస్తున్న న్యాయవాది దివాకర్, శంకర్, పువి నవీన్, కుమార్, కల్పన



తార్నాకలోని తన క్యాంపు కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న జీహెచ్‌ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి



లాలాపేట్ శ్రీదుర్గా హైస్కూల్‌లో ఆట పాటలతో చిన్నారుల నృత్యాలు




నారాయణ హైస్కూల్‌లో జరిగిన గణతంత్ర వేడుకల్లో ఏజీఎం శ్రీనివాస్‌రెడ్డి, ఆర్ఐ మాధవరెడ్డి, ప్రిన్సిపాల్ మెహరున్నీసా తదితరులు

ఆదాయ ఆర్జనలో దక్షిణ మధ్య రైల్వే రికార్డు

- జీఎం అరుణ్‌కుమార్‌జైన్

సికింద్రాబాద్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అత్యుత్తమ ఆదాయాలను నమోదు చేయడం ద్వారా దక్షిణమధ్య రైల్వే అద్భుతమైన పనితీరు కొనసాగిస్తున్నదని జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్‌జైన్ తెలిపారు. 2023 ఏప్రిల్- డిసెంబర్ కాలంలో 14,738 కోట్ల రూపాయల స్థూల ఆదాయాన్ని సముపార్జించినట్లు వెల్లడించారు. గత ఏడాదితో పోలిస్తే 950 కోట్లు అధికంగా ఆర్జించడం ద్వారా రికార్డు సృష్టించినట్లు పేర్కొన్నారు. సికింద్రాబాద్ రైల్వే స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఆవరణలో శుక్రవారం జరిగిన గణతంత్ర వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రైల్వే జీఎం మాట్లాడుతూ జోన్ సరుకు రవాణాలో 100 మిలియన్ టన్నులను, 10వేల కోట్ల ఆదాయాన్ని తక్కువ వ్యవధిలో అధిగమించి చరిత్ర సృష్టించినట్లు చెప్పారు. ఏప్రిల్-డిసెంబర్ కాలంలో 200 మిలియన్ల మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చడం ద్వారా 4,286 కోట్ల ఆదాయాన్ని ఆర్జించినట్లు వివరించారు. మౌలిక సదుపాయాల అభివృద్ధిపై కూడా దృష్టి సారించామని, దక్షిణమధ్య రైల్వే మూలధన వ్యయంలో 13,452 కోట్లు ఖర్చు చేసినట్లు అరుణ్‌కుమార్‌జైన్ తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 11 కిలోమీటర్ల మేర నూతన రైల్వే లైన్లు, 105 కిలోమీటర్ల డబుల్ లైన్లు, 96 కిలోమీటర్ల మేర మూడో లైన్లు ప్రారంభించినట్లు వివరించారు. వేడుకల్లో భాగంగా రైల్వే సిబ్బంది ప్రదర్శించిన విన్యాసాలు అబ్బురపరచాయి.



గౌరవ వందనం స్వీకరిస్తున్న దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్‌కుమార్‌జైన్





దక్షిణ మధ్య రైల్వే ఆధ్వర్యంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో భాగంగా అబ్బుర పరచిన విన్యాసాలు

ఫుట్‌బాల్ టోర్నమెంట్ ప్రారంభం

తిరుమలగిరి, జనవరి 26(ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్ నియోజకవర్గం తిరుమలగిరిలోని ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో సీఎం కప్ పోటీలు ఎంతో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు విచ్చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలంటే ఇట్లాంటి పోటీలు అవసరమని వారిలో స్ఫూర్తినింపేందుకు యూనిటీ స్పోర్ట్స్ అకాడమీ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రాంతంలోని ప్రతి మండల స్థాయి నుంచి ఆటల పోటీలను ప్రోత్సహిస్తూ యువతలో కొత్త ఉత్సాహాన్ని నింపుతామని అందుకు ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో కంటోన్మెంట్ కాంగ్రెస్ నా యకురాలు వెన్నెలతో పాటు తదితరులు పాల్గొన్నారు. 26వ తేది నుంచి ఫిబ్రవరి నాలుగో తేది వరకు జరిగే ఈ పోటీల్లో జంట నగరాల నుంచి 12 టీంలు పాల్గొన్నాయని నిర్వాహకులు రైమండ్ హార్వర్డ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ బోర్డ్ మాజీ ఉపాధ్యక్షుడు జయప్రకాష్, రాష్ట్ర మైనారిటీ ఎస్సీ సెల్ విభాగం కన్వీనర్ రైడన్ రోజ్, మైఖెల్ తదితరులు సీఎం కప్ వివరాలు వెల్లడించారు. ప్రతీ రోజు పోటీలు జరుగుతాయని, మధ్యాహ్నం 3:30 నుంచి ప్రారంభమవుతాయన్నారు. నాలుగో తేదీన విజేతలకు బహుమతులు అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. యూనిటీ స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



ఫుట్‌బాల్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు